## ప్రజల భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

రాజంపేట అర్బన్, జనవరి 18 ప్రభాతవార్త




పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలని, బాధ్యతగా తీసుకోవాలని రాజంపేట వైఖోమ్ నైదియాదేవి పిలుపునిచ్చారు. శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ క్రీడా మైదానం నుంచి ప్రారంభించిన ర్యాలీని సబ్ కలెక్టర్ ప్రారంభించారు. రెండు కిలోమీటర్లు ర్యాలీలో సబ్ కలెక్టర్ తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ,అన్నమాచార్య యూనివర్సిటీ విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రం చేసుకునేందుకు సామాజిక బాధ్యతగా తీసుకోవడంతో పాటు కొంత సమయం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్రాజు, నోడల్ ఆఫీసర్ సహదేవరెడ్డి,మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు , తాసిల్దార్ పీర్ మున్నీ, డాక్టర్ శేఖర్, వివిధ శాఖల అధికారులు ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



ఆదివారం 19 జనవరి 2025


## హోరాహోరీగా సబ్ జూనియర్ హాకీ పోటీలు

### ఫైనల్స్‌లో ప్రవేశించిన కడప-అనకాపల్లి జట్లు

మదనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :

మదనపల్లె బిటి కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 14వ హాకీ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ హాకీ పోటీలు హోరాహోరీగాన సాగాయి. ఈ పోటీల్లో కడప, అనకాపల్లి జట్లు సత్తా చాటి ఫైనల్ స్థానాన్ని ఖరారు చేసుకొన్నాయి. 14హాకీ ఏపి సబ్ జూనియర్ హాకీ పోటీలు గత రెండు రోజులుగా మదనపల్లె బిటి కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నారు. క్రిష్ణ, విశాఖపట్టణం, ఎన్‌టిఆర్, గుంటూరు, నెల్లూరు, ఏలూరు, కడప, కాకినాడ, తిరుపతి, సత్యసాయిజిల్లా, పశ్చిమ గోదావరి, అన్నమయ్య, చిత్తూరు, అనకాపల్లి జిల్లాల నుంచి హాకీ జట్లు పాల్గొన్నాయి. శనివారం నిర్వహించిన లీగ్‌దశ నుంచి క్వార్టర్ ఫైనల్స్ దాటుకొని, సెమీఫైనల్స్‌లో కడప, అనకాపల్లి జట్లు సత్తాచాటి ఫైనల్స్ ఖరారు చేసుకొన్నాయి. ఆదివారం ఫైనల్ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నట్లు హాకీ అకాడమీ జనరల్ సెక్రటరీ శివప్రసాద్ తెలిపారు. శనివారం జరిగిన మ్యాచ్‌లను హాకీ ఏపిఅధ్యక్షులు చాణిక్యరాజు, ట్రెజరర్ థామస్‌లు వీక్షించారు.



# ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజ నిర్మాణం

### కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని కేంద్రం ఆదుకుంది... ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుంది... ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు









మైదుకూరు, జనవరి 18 : ప్రభాతవార్త

తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగువర్గాల ధైర్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజాన్ని సాధిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా మైదుకూరులో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ రాజకీయాలకు కొత్త నిర్వచనం తెచ్చింది ఎన్టీఆరే. రాజకీయం అంటే పెత్తందారీ విధానం కాదు.. పేదల జీవితాలను మార్చి చూపడమని ఆయన ఆచరణలో చూపించారు. కేవలం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకురావడం ప్రపంచంలో ఒక్క ఎన్టీఆర్ కే సాధ్యమైంది. ఒకప్పుడు మనల్ని మదరాసీ అనేవారు. ఢిల్లీని గడగడలాడించి, తెలుగువారికి ఒక గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్. సంక్షేమానికి కొత్త అర్థం చెప్పారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారు. సంస్కరణలకు నాంది పలికారు. ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులని చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. దేశ చరిత్రల్లో రాజకీయాలకు కొత్త రూపు ఇచ్చారు. ఇవాళ దేశమంతా ఆహార భద్రత గురించి మాట్లాడుతున్నారు కానీ ఆనాడే పేదలకు రూ. 2కే కేజీ బియ్యం ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. పేదలకు రూ. 35 పింఛను ప్రవేశపెట్టారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నేడు రూ. 4 వేలు పింఛను ఇస్తున్నాము. పేదలకు పక్కా ఇళ్లకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. రాజకీయాల్లోకి చదువుకున్న వారిని తీసుకొచ్చారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించారు. మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచాడంటే ఆనాడు ఎన్టీఆర్ వేసిన పునాదే కారణం. మనలానే ఎన్టీఆర్ కూడా సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి పనిచేసి అంచెలంచెలుగా ఎదిగారు. క్రమశిక్షణతో జీవించారు. ఒక రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సినీ వినీలాకాశంలో వెలుగొందారు. రాముడు ఎలా ఉంటాడో మనకు తెలీదు. మనకు రాముడు, శ్రీకృష్ణుడు అంటే ఎన్టీఆరే అని చంద్రబాబు అన్నారు.సంక్షేమానికి నిర్వచనం ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు. రాజకీయాల్లో రాణించాలని మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. దేశంలో మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లకు పునాది వేసింది ఎన్టీఆరే. ఆడబిడ్డలు చదువుకోవాలని మహిళా విశ్వవిద్యాలయం పెట్టారు. కర్షక, కార్మిక, మైనారిటీ సోదరులకు సంక్షేమం అందించారు. పేదరికం పూర్తిగా నిర్మూలించాలనేది ఎన్టీఆర్ కల. పేదరికం లేని సమాజం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. ఆనాడు ఎన్టీఆర్ రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ఎండిపోయిన ప్రాంతానికి సాగు నీరందించేందుకు తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. కడప జిల్లాలో గండికోట ఎన్టీఆర్ చలవేనని చంద్రబాబు గుర్తు చేశారు. వైసీపీ నేతలకు తెలిసింది కథలు చెప్పడమే కడప జిల్లా వైసీపీ నేతలు కథలు చెప్పారే కానీ చేసిందేమీ లేదు. టీడీపీ చేసిన అభివృద్ధి మినహా వారు ఏమీ పట్టించుకోలేదు. నీటి పారుదల ప్రాజెక్టులు కట్టింది టీడీపీనే. భవిష్యత్ లో కడప జిల్లా హార్టికల్చర్ హబ్ గా తయారవుతుంది. వరి కంటే పండ్ల తోటలు వేసుకుంటే నాలుగింతలు లాభం వస్తుంది. అరటి, కమలా తోటలకు ప్రాధాన్యత ఇచ్చాం. మైక్రో ఇరిగేషన్ కి 90 శాతం సబ్సిడీ ఇస్తే దాన్నీ తీసేశారు. మేము వచ్చాక మళ్లీ సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ చేపట్టాము. ఒకప్పుడు కడపలో ముఠా కక్షలు ఉండేవి. ముఠాలను పూర్తిగా అణిచివేసిన పార్టీ తెలుగుదేశం. కడప ఎయిర్ పోర్టుకు రూ. 250 కోట్లతో టన్నెల్ కడుతున్నాము. అప్పట్లో నేనే రన్ వే, నైట్ ల్యాండింగ్ సౌకర్యం కల్పించాను. గత ఐదేళ్లో ఒక్క ఫ్లైట్ రాలేదు. ఇకపై కడప ఎయిర్ పోర్టు నుంచి ఎక్కడికైనా వెళ్లిరావచ్చు. ప్రపంచంలోనే అందమైన ప్రదేశాల్లో గండికోట ఒకటి. ఈ ప్రాంతాన్ని టూరిజం కోణంలో అభివృద్ధి చేస్తే ఉపాధి అవకాశాలు వస్తాయి. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. గండికోటకు కేంద్రం ఇప్పటికే రూ. 80 కోట్లు మంజూరు చేసింది. ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తాము. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు విషయంపై ఆలోచన చేస్తాను. గత పాలకులు ఐదేళ్లు మాటలు చెప్పారు. రాజోలు ఆనకట్టకు ఒక తట్ట మట్టి వేయలేదు. రాజోలిబండ ఆనకట్ట అభివృద్ధి చేసి 90 వేల ఎకరాలకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. సీమ రైతాంగం మీసం తిప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయిఏపీ జీవనాడి పోలవరం. 4 వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. నేను ముందస్తు జాగ్రత్తలు తీసుకొని రాయలసీమలో ప్రాజెక్టులను నీటితో నింపాను. పోలవరం నుంచి 300 టీఎంసీల నీరు సీమకు వస్తే ఇక్కడ ప్రగతి పరుగులు పెడుతుంది. గత ప్రభుత్వం పోలవరాన్ని గోదావరిలో ముంచేసింది. రూ. 12,157 కోట్లు కేంద్రం ఫేజ్ వన్ కింద ఇవ్వడంతో డయాఫ్రం వాల్ ప్రారంభించాం. రెండేళ్లలో పోలవరం పూర్తిచేస్తాం. ఇప్పటికే పోలవరం కృష్ణా అనుసంధానం చేశాం. కృష్ణా డెల్టాలో వాడే నీరు శ్రీశైలం ద్వారా సీమకు అందించాం. రాబోయే రోజుల్లో పోలవరంబనకచర్ల అనుసంధానం చేయగలిగితే గేమ్ ఛేంజర్ అవుతుంది. బనకచర్ల వరకూ నీరు తీసుకురావడం నా జీవితాశయమని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం చేయూకేంద్ర సాయంతో ఏపీ అభివృద్ధి పట్టాలెక్కింది. ఏపీ ప్రజలు 21 పార్లమెంటు సీట్లు గెలిపించారు. వెంటిలేటర్ పై ఉన్న ఏపీకి కేంద్రం ఆక్సిజన్ అందించింది. అమరావతి పనులు జరుగుతున్నాయి. పోలవరం పనులు వేగవంతయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీ వచ్చింది. రూ. 50 వేల కోట్ల వ్యయంతో జాతీయ రహదారులను మూడేళ్లలో పూర్తిచేస్తాం. రూ. 70 వేల కోట్లతో రైల్వే లైన్లు వేస్తున్నారు. 12.94 శాతం వృద్ధి రేటు సాధించాము. దీన్ని 15 శాతానికి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాము. టీడీపీకి ఒక చరిత్ర ఉంది. నేషనల్ ఫ్రంట్ ను ఎన్టీఆర్ ను అధికారంలోకి తెచ్చారు. ఎన్డీఏ కన్వీనర్‌గా నేను ఇద్దరు ప్రధానుల నియామకంలో ముఖ్యపాత్ర పోషించాను. ఎన్డీఏ వన్ లో వాజ్ పేయి గారికి సహకరించి సమైక్యాంధ్రను అభివృద్ధి చేశాము. ఎన్డీఏ 2 లో ప్రధాని మోదీ నాయకత్వంలో పనిచేశాము. ఇప్పుడూ పనిచేస్తున్నాము. నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తుంది. తెలుగుజాతి నెంబర్ వన్ గా ఉండాలనేది నా సంకల్పం. కార్యకర్తల సంక్షేమానికి నారా లోకేష్ పెద్దపీకోటి సభ్యత్వాలతో టీడీపీ రికార్డు సృష్టించింది. నారా లోకేష్ టీడీపీ జాతీయ కార్యదర్శి అయ్యాక కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేశారు. రూ.130 కోట్లతో కార్యకర్తల బీమా, సంక్షేమానికి వెచ్చిస్తున్నారు. మిమ్మల్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాము. తెలుగుదేశం కార్యకర్తలు నాకు ప్రాణ సమానం. అవినీతిపై ప్రశ్నించిన ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యను బలితీసుకున్నారు. ఆ కార్యకర్తల స్ఫూర్తి తెలుగుదేశానికి శ్రీరామ రక్ష. నేను ఏ పనిచేసినా ముందుగా కార్యకర్తల గురించి ఆలోచన చేస్తాను. ఎన్టీఆర్ స్ఫూర్తితో కార్యకర్తలు ఇంకా వేగం పెంచాలి. మొన్నటి ఎన్నికల్లో ఒక చరిత్ర సృష్టించాం. కడప జిల్లాలోనూ 10కి ఏడు గెలిచాం.

కడప పార్లమెంటులో 7కి ఐదు గెలిచాం. ఇంకొంచెం కష్ట పడితే కడప పార్లమెంటు స్థానం కూడా మనకే దక్కేది. ఈసారి ఎన్నికల్లో కడ ప జిల్లాలో 10కి 10 సీట్లు గెలవాలి. గడిచిన ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. విర్రవీగిన నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్టీఆర్ మరణించి 29 ఏళ్లయినా ఆయనపై ప్రజల్లో అభిమానం అలాగే ఉందంటే ఆయన చేసిన మంచి పనులు కారణం. ఎన్టీఆర్ గారి 29వ వర్ధంతి సందర్భంగా కార్యకర్తలు పేదరికం లేని సమాజం కోసం నిరంతరం పనిచేస్తామని సంకల్పం చేయాలి. శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో కడపలో 6 నెలల్లో పార్టీ కార్యాలయం పూర్తి చేస్తాం. ఆగస్టు 15 నాటికి కడపలో పార్టీ ఆఫీస్ ప్రారంభిస్తాము. స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మైదుకూరులో ప్రారంభిస్తున్నాము. ప్రతి నెలా 3వ శనివారం రాష్ట్రమంతటా ఈ కార్యక్రమం జరుగుతుంది. మన ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆలోచనలు బాగుంటాయి. అందరం కలి సికట్టుగా స్వచ్ఛాంధ్ర సాధిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

### గృహ నిర్మాణ లేఔట్లలో చేపట్టిన పనులను

## వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి జనవరి 18 ప్రభాతవార్త



రాయచోటి మండలం దిగువ అబ్బవరం ఎన్టీఆర్ నగర్ గృహ నిర్మాణ లేఔట్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి రూరల్ దిగువ అబ్బవరం ఎన్టీఆర్ నగర్ లేఔట్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పలు పనులను తనిఖీ చేశారు. సదరు లేఔట్ మరియు ఏపీ మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న లేఔట్లలో సీసీ రోడ్ల నిర్మాణ ప్రగతి, విద్యుత్ పోల్స్, మరియు లైన్ల ఏర్పాటు, నీటి వసతి, ఇతర మౌలిక వసతుల కల్పన, ఆర్చి నిర్మాణం తదితరాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీ చేశారు. చేపట్టిన పనులను ఈ మాసంతంలోగా నాణ్యతగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పనుల పూర్తిలో భాగంగా రోజువారి ప్రగతిని తనకు తెలియజేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ దయాకర్ రెడ్డి, హౌసింగ్, డ్వామా పీడీలు శివయ్య, వెంకటరత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసన్నకుమార్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, హౌసింగ్ డిఈ సుబ్బరామయ్య, ఏఈ రామ్మోహన్ రెడ్డి, తాసిల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీవో వెంకటేష్, విద్యుత్తు, హౌసింగ్ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెత్తరహిత పట్టణంగా మదనపల్లె

### ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్, కమీషనర్‌లు

మదనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :

చెత్తరహిత పట్టణంగా మదనపల్లెను తీర్చిదిద్ది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సబ్‌కలెక్టర్ మేఘ స్వరూప్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, కమీషనర్ ప్రమీలలు తెలిపారు. శనివారం స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి అవెన్యూరోడ్డు, బెంగుళూరు బస్టాండు, మల్లికార్జునసర్కిల్, ఆర్టీసి బస్టాండు వరకు మహిళలతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్‌లు మాట్లాడుతూ స్వచ్ఛతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. ఇంటితో పాటు పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకొన్నప్పుడే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంపట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. మున్సిపల్ వాహనాలకు తడి, పొడి చెత్తలను వేరు చేసి పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలన్నారు. జెండాఊపి వారు ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె డిఎస్‌పి దర్బార్ కొండయ్యనాయుడు, మున్సిపల్ డిఈ శ్రావణి, మెప్మా పిఆర్‌పి మధుసూదన్‌రెడ్డి, టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదెళ్ళ విద్యాసాగర్, కౌన్సిలర్లు కరీముల్లా, గాంధీ, తులసీ రామక్రిష్ణ,టిడిపి నాయకులు, టౌన్‌బ్యాంకు డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. రూరల్ మండలంలో కూడా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఎండిఓ తాజ్‌మస్రూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛఆంధ్రాపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారు.




## చలన చిత్ర రంగంలో ధృవతార ఎన్టీఆర్

వేంపల్లి, జనవరి 18, ప్రభాతవార్త :

తెలుగు చలన చిత్ర వినీలాకాశంలో , రాజకీయ రంగం లో నందమూరి తారక రామారావు ఒక ధృవతార అని టిడిపి వేంపల్లి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి టిడిపి నేతలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణ జన్ముడు, యుగ పురుషుడని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల వారికి కూడు, గూడు, గుడ్డ అందించిన అసలైన ప్రజాస్వామ్య ప్రవక్త ఎన్టీఆర్ అని శ్లాఘించారు. సమాజమే దేవాలయం, సామాన్య మానవుడే దేవుడు, ఆ దేవునికి నైవేద్యం సమర్పించడమే నా సిద్ధాంతం అని చెప్పిన నూతన సిద్ధాంత కర్త అన్నారు. తెలుగు భాష పునరుజ్జీవనానికి కృషిచేసిన అసలైన తెలుగు బిడ్డ అన్నారు. తెలుగు గంగ, గాలేరు నగరి,హంద్రీ , స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో బాలస్వామి రెడ్డి రామ గంగిరెడ్డి వెంకటస్వామి పి పి చంద్రయుడు పసుపులేటి వీరభద్ర షేక్ మొహమ్మద్ మడక శ్రీనివాసులు దక్క రమేష్ పూల బక్షు బాబు షరీఫ్ యుగంధర్ షేక్ ఫయాజ్ డీలర్ ఈశ్వరయ్య డాక్టర్ కరిముల్లా మొదలగు తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

రైల్వే కోడూరు జనవరి 18 ప్రభాత వార్త:



స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అన్నారు. రైల్వేకోడూరు పట్టణంలో స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయం నుండి ఎర్రచందనం పార్క్ వరకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్,డిఎఫ్ ఓ జగన్నాథం సింగ్,ఫారెస్ట్ రేంజర్ శ్యాంసుందర్,ఎంపీడీవో నాగార్జున రావు,తాసిల్దారు మహబూబ్ చాంద్ పలు శాఖ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు తో ర్యాలీ నిర్వహించారు.ఎర్రచందనం పార్కులో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చీపురు పట్టి ఆసుపత్రిలో పరిసరాలను శుభ్రం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ డి హెజ్ నాగార్జున,కోడూరు రెంజర్ శ్యాంసుందర్, బాలపల్లి రెంజర్ ప్రభాకరరెడ్డి,హౌసెంగ్ డి ఈ మురళి,ఏపీఎం వసుందర, ఆర్‌యస్‌జూ రమేష్, కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అన్నమయ్య కలెక్టర్

సుండుపల్లి, జనవరి18,ప్రభాతవార్త:

మండల కేంద్రం లోని నాలుగు రోడ్ల కూడలిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, రాజకీయ నాయకులు,డ్వాక్రా మహిళలు, స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా మానవ హారం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మడితాడు ఉర్దూ పాఠశాల నందు జరిగిన స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అన్నమయ్య జిల్ల కలెక్టర్ శ్రీధర్ చామకూరి ముఖ్య అదితి గా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ముఖ్య ఉద్దేశం గురించి వివరించారు మన గ్రామంలో ఉన్నటువంటి మురికి కాలువలు మనం క్లీన్ చేసుకోవాలని తెలిపారు. అటు ప్రజలు, ఇటు రాజకీయ నాయకులు,అధికారులు అనధికారులు సమిష్టి గా పాల్గొని పరిశుభ్రతలో అందరు సమానమే అని తెలిపారు. జపాన్ లో టాయ్ లెట్స్ గురించి అక్కడ ప్రజలు టాయ్ లెట్స్ ను దేవాలయంగా భావిస్తరన్నారన్నారు. ప్రతి నెల ఒక క్రొత్త పథకం తో మీ ముందుకు వస్తామన్నారు. ప్రతి ఇంట్లో చెత్త తీసుకోవడానికి వచ్చే వారి పట్ల గౌరవంగా ప్రవర్తించడం, తడి చెత్తను, ఆకుకూరలు,పండ్లు కుళ్ళినవి అన్ని వారి చేతికి అందించడం ఇలాంటివి చేసి పరి శుభ్రంగా పరిసరాలను ఉంచితేమన గ్రామం పరిశుభ్రంగా ఉంటుందనీ మనకు ఎలాంటి వ్యాధులు రావనీ , దోమలు రావనీ, మన ఆదాయం పెరుగుతుంది,హాస్పిటల్ ఖర్చు తగ్గుతుంది,అభివృద్ధి పెరుగుతుంది, అన్నింటికి పరిశుభ్రత కారణం అని అన్ని తరాలవారికి తెలియచేయాలనీ తెలియ జేశారు. ముక్యంగా ఇక్కడ ఉన్న నాయకులు, అధికారులు ప్రజలు అందరం కలిసి ఎక్కడైనా చెత్త ఉంటే దానిని తీసి వేయుటకు కష్టపడదాం అన్నిటెలిజేశారు. అనంతరం నడిమి తురకపల్లి దగ్గర అందరు కలిసి చెత్త ను ఎత్తడం జరిగింది. మండల తెలుగుదేశం అధ్యక్షుడు కళ్ళే రెడ్డెప్ప మాట్లాడుతు మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా తీసుకు పోతున్నాడని కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో ఇలాంటి యేన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దైవాదీనం, ఎమ్‌పిడిఒ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు మరియు పోలీస్ సిబ్బంది,ఉర్దూ స్కూల్ ఉపాధ్యాయులు,హెడమాస్టర్, మండల టి డి పి అధ్యక్షుడు కళ్ళే రెడ్డెప్ప, జనసేన నాయకుడు శ్రీనివాస్, టి డి పి నాయకుడు ప్రసాద్ రాజు,డ్వాక్రా మహి ళలు అంగన్వాడీ సూపర్ వైజర్ వనజ మరియు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## స్వచ్ఛాఆంధ్రా, స్వచ్ఛాదివాస్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి



**కురబలకోట, జనవరి 18 ప్రభాతవార్త :**
స్వచ్ఛాఆంధ్రా, స్వచ్ఛాదివాస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని టిడిపి ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈకార్యక్రమం ప్రతినెల మూడవ శనివారం నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేసిందని కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులునిర్వహించాలని కోరారు. కురబలకోటలో జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు టిడిపి శ్రేణులు పాల్గొని చెత్తా చెదారాన్ని తొలగించారు. ర్యాలీలో పాల్గొని జంగావారి పల్లె క్రాస్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడ్ మల్లికార్జునసాయుడు, వైజి.సురేంద్ర, జంగా రాఘవరెడ్డి, వైజి.రమణ, ఏఓ నాగరాజ, గ్రామసెక్రటరీ శేషగిరికుమార్, ఏపిఓ వెంకటేష్, ఏపిఎం శ్రీనివాసులు, ఎంపిడిఓ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు - వ్యక్తి మృతి

**పెండ్లిమర్రి, జనవరి 18, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలం మిట్టమీదపల్లె గ్రామానికి చెందిన బాదుల్లా పరువులు అమ్ముకుంటూ గత 40 సంవత్సరాలుగా చుట్టు పక్కల ప్రాంతాల్లో సుపరచితుడు తన రోజు వారి పని నిమిత్తం వ్యాపారం చేసుకొని తన ఆటోలో జంగంరెడ్డిపల్లె, రంపతాడు రహదారి నుంచి పులివెందుల, కడప మెయిన్ రోడ్డు ఎక్కుతుండగా పులివెందుల నుంచి కడపకు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఆటో పల్టీలు కొట్టింది. అందులో ఉన్న బాదుల్లాకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన కడప రిమ్స్‌కు తరలించడం జరిగింది. పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి తరలిస్తుండగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్



**పెండ్లిమర్రి, జనవరి 18, ప్రభాతవార్త:**
పెండ్లిమర్రి మండలం గ్రామ పంచాయతీ నందు శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రజలందరిని భాగస్వామ్యం చేస్తూ వీధులు శుభ్రం చేశారు. ఇందులో భాగంగా ర్యాలీ, మరియు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఐసీడీఎస్, డ్వాక్రా సభ్యులు అలాగే చెర్లోపల్లె సర్పంచి గంగిరెడ్డి, పెండ్లిమర్రి సర్పంచ్ నాగమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**సిద్దవటం, జనవరి 18, ప్రభాతవార్త:**



మండలంలోని మాధవరం-1 గ్రామం ఎస్.కె.ఆర్.నగర్ వద్ద శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు స్వగృహం వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెదేపా నేత సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలతో పార్టీ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రాష్ట్రంలో ఎన్టీఆర్ ఆశయాలతో రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు పేద బలహీన వర్గాలకు అండగా ఉన్నారని ప్రజలకు చెప్పిన ప్రతి వాగ్దానం అమలు చేస్తున్నారని ఈ వేడుకల్లో ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప మండలాధ్యక్షుడు మాస బాలకృష్ణ, పార్లమెంటు వాణిజ్య అధికార ప్రతినిధి చంద్ర, దేరంగుల శ్రీకాంత్, పార్లమెంటు కార్యదర్శి అందూరి నాగమణిరెడ్డి, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాజశేఖర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మాజీ డైరెక్టర్ మల్లు వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ ప్రతినిధి శీను, పార్ల శ్రీనివాసులు, ఉప్పల రామకృష్ణ, మునగపాటి సుబ్బరాయుడు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరులో రక్త దాన శిబిరం

**రైల్వే కోడూరు జనవరి 18 ప్రభాత వార్త:**



రక్తదానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదానం చేసినట్లుని టిడిపి ఇన్చార్జ్ కుడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. నందమూరి తారక రామారావు 29 వర్ధంతి సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం నందు భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఐదు మండలాల నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు అరవ శ్రీధర్, ముక్కా విశాల్ రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం

**సిద్దవటం, జనవరి 18, ప్రభాతవార్త:**
సిద్దవటం మండలంలోని భాకరాపేట గ్రామం కడప-చెన్నై జాతీయ రహదారి నడి వీధి గంగమ్మ గుడి వద్ద పులివెందుల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు భాకరాపేటలో బద్వేలు వైపు నుంచి వచ్చినా ప్రయాణికులు తిరుపతి వెళ్లడానికి బస్సు ఎక్కుతుండగా ఒక్క సారిగా రేడియేటర్ వద్ద మంటలు చెలరేగి పొగలు రావడంతో డ్రైవర్ బస్సును నిలిపి హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకొని మంటలు ఎగిసి పడకుండా బిందెలతో నీళ్లు చల్లడంతో పెను ప్రమాదం తప్పింది. ట్రాఫిక్ అంతరాయం కలగడంతో దాదాపు 20 నిమిషాల పాటు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయమై ఏఎస్పై సుబ్బరామచంద్ర వివరణ కోరగా పులివెందుల నుంచి చెన్నై వెళ్తున్న బస్సులో 18 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులను సురక్షితంగా వేరే బస్సులో తరలించామని ఎవరికీ ఎటువంటి ప్రమాదం లేదని తెలిపారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

**సిద్దవటం, జనవరి 18, ప్రభాతవార్త:**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మండల టీడీపీ నాయకులు అన్నారు. మండల కేంద్రమైన సిద్దవటంలో మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ బాషా స్వగృహంలో శనివారం ఎన్టీఆర్ 29 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు మోహన్‌రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి దశరథ నాయుడు, మాజీ మార్కెట్ చైర్మన్‌లు మల్లు సంజీవరెడ్డి, జవహర్ బాషా, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి నిత్యపూజ కోన మాజీ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్, ముస్లిం మైనార్టీ నేత డా.వీరభద్రుడు, మాజీ సిం గల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి, సర్పంచ్ ప్రతినిధి శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ జోన్ చైర్మన్‌గా మేధాహల్ భార్గవ్

**బద్వేలు అర్బన్ జనవరి 18 ప్రభాతవార్త :**



బద్వేలు పట్టణంలో వాసవి క్లబ్ అధ్యక్షులుగా బద్వేల్ ప్రాంతంలో నిరుపేద వైశ్యులకు దాతల సహాయ సహకారాలకు అనేక సేవా కార్యక్రమాలను చేపట్టి పలువురు ఆదరభిమానాలు పొందిన మేధాహన్ భార్గవ్ సేవలను గుర్తించి వాసవిక్లబ్ జోన్ చైర్మన్‌గా నియమించడం సంతోష్కరమని వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్దయ్య, వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి అన్నారు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు మేధాహల్ భార్గవ్‌ను వాసవి క్లబ్ చైర్మన్‌గా ప్రకటించడం పట్ల వారికి పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారస్తులు, నాయకులు, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు,

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**వాల్మీకిపురం జనవరి 18 ప్రభాతవార్త :**



పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతను పాటించడం వల్ల ఆరోగ్యం సాధ్యమౌతుందని ఎంపీడీవో మనోహర్రాజు అన్నారు. స్వచ్ఛాంధ్ర స్వచ్ఛదివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పంచాయతీ కార్యాలయం నుంచి మండలంలోని అన్నిశాఖల అధికారులు, సిబ్బందితో కలిసి పట్టణ పురవీధు ల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ నీరజ, మెడికల్ ఆఫీసర్ రవికుమార్, పంచాయతీ ఈవో రవీంద్రనాథ్, ఉపసర్పంచి కేశవరెడ్డి, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతికి అన్నదానం భేష్!

**తంబళ్లపల్లె జనవరి 18 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా హై స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్, టైల్స్ శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ మణి బృందం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారిని టిడిపి ఇన్చార్జి జయచంద్రారెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు,మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి,తో పాటు టిడిపి నాయకులు, జనసేన, బిజెపి నాయకులు ప్రశంసలతో ముంచెత్తారు. వారు మాట్లాడుతూ నాటికి నేటికీ తెలుగుజాతికి ఎన్టీఆర్ చిరస్మరణీయుడని ఆయన పేరుతో అన్నదానం చేయడం గర్వంగా ఉందని చెప్పారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ విజయవంతం



**కలికిరి, జనవరి 18, ప్రభాతవార్త:**
మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో ఎంపీడీవో భానుమూర్తిరావు, ఈవోఆర్డీ మహ్మద్ రియాజుద్దీన్ పర్యవేక్షణలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం విజయవంతమైంది. మండల కేంద్రంలోని కలికిరి పంచాయతీలో శనివారం ఉదయం ఎంపీడీవో భానుమూర్తిరావు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పంచాయతీలోని పరిసరాలను మంచినీటి ట్యాంకులను పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్, ఆశా కార్యకర్తలు, వెలుగు అధికారులు స్వయం సహాయక సభ్యులు సమన్వయంతో పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. మర్రికుంటపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎంపీడీవో భానుమూర్తిరావు, ఈవోఆర్డీ మహ్మద్ రియాజుద్దీన్‌లు సందర్శించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి, వెలుగు ఏపీఎం దేవసేన, మర్రికుంటపల్లె వీఆర్వోలు సురేష్‌కుమార్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వెలుగు సీసీలు ఆంజనేయులు, శంకర్, ఏపీవో సుజాత, కలికిరి పంచాయతీ ఈవో అశోక్, పంచాయతీ కార్యదర్శులు గిరి, జనీఫారాణి, మయూరి, తిమ్మారెడ్డి, గోపీ, నాయకులు రాజంపేట పార్లమెంటు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్,వాసనూరి చిన్నరెడ్డయ్య, వాసనూరి వెంకటపతి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కలికిరిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**కలికిరి, జనవరి 18, ప్రభాతవార్త:**
మండలంలో శనివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి తెదేపా వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు వర్ధంతి తెదేపా మండలాధ్యక్షులు నిజాముద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కలికిరి క్రాస్ 4రోడ్ల కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, టీడీపీ నాయకులు కంపా సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతీ, పీలేరు నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అగస్త్రీశ్వర్, కలికిరి పంచాయతీ బూత్ కన్వీనర్ నాగరాజు, మైనార్టీ నాయకులు మునాఫ్, అల్లాఉద్దీన్, మున్వర్ అలీ, షబ్బీర్, నాగభూషణ్‌రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి

**జమ్మలమడుగు, జనవరి 18, ప్రభాతవార్త:**



భారతదేశ చరిత్రలోనే సినీ రంగంలో మరియు రాజకీయ రంగంలో ప్రత్యేక గుర్తింపుతో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణరెడ్డి, శివనాథ్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, తెదేపా అనుబంధ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**కమలాపురం జనవరి 18 ప్రభాత వార్త**



నగర పంచాయతీ నందు "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ పగడాల జగనాథ్ ఆధ్వర్యంలో పట్టణంలో పలు ప్రాంతాలలో చెత్త కుప్పలను తొలగించి ఆ ప్రదేశంలో రంగురంగుల ముగ్గులు వేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పట్టణంలోని కాలువలోని పూడికతీత పనులను జెసిబి ద్వారా నిర్వహించారు, వాటర్ ట్యాంకర్ శుభ్రపరిచారు, మరియు క్రాస్ రోడ్డు వద్ద మానవహారం ఏర్పరిచి స్వచ్ఛ సర్వేశ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ మేరీ ప్రసంగిస్తూ పట్టణ ప్రజలు పారిశుద్ధ్య ప్రమాణాలను పాటించాలని వీధులలో కాలువల్లో చెత్తను పారే వేయకుండా వారి ఇంటి వద్దకు వచ్చే మునిసిపల్ వాహనమునకు అందించాలని మరియు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిల్ సభ్యుడు బాదుల్లా, మున్సిపాలిటీ మేస్త్రి శ్రీను ,స్వీపర్లు,మెప్మా ఆర్పీలు, సి ఓ లు లావణ్య, ప్రజ్యోత్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యుగ పురుషుడి వర్ధంతి వేడుకలు

**పీలేరు జనవరి 18 ప్రభాతవార్త :**



తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన తెలుగు ప్రజల గుండెచప్పుడు, యుగపురుషుడు, కారణ జన్ముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్‌తోనే తెలుగు జాతికి గుర్తింపు

**మదనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :**



తెలుగువారి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కిందంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం పట్టణంలో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్‌టిఆర్ సర్కిల్‌లోని నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందమూరి తారకరామారావుతో తెలుగుజాతికి ఎనలేని గుర్తింపు వచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, నాయకులు మోడెం సిద్దప్ప, ఆర్‌జె.వెంకటేష్, పులిమహాలక్ష్మి, నాగవేణి, జేసిబి మధు, బాబునాయుడు, రంగస్వామినాయుడు, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, ఉప సర్పంచ్ భారతి, డ్యాన్ రెడ్డప్ప, టౌన్‌బ్యాంకు డైరెక్టర్లు చిన్ని, సోమశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ళబైలు కాలనీలో మౌళిక వసతులు కల్పించండి

**మదనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :**
రూరల్ మండలంలోని కోళ్ళబైలు పంచాయితీ వైఎస్‌ఆర్ కాలనీలో మౌళిక వసతులు కల్పించాలంటూ బివైఎస్ ఆధ్వర్యంలో శనివారం సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బివైఎస్ అధ్యక్షులు పునీత్ మాట్లాడుతూ పట్టణానికి సమీపంలో ఉన్న వైఎస్‌ఆర్ కాలనీలో మౌళిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు కాలనీని సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బివైఎస్ నాయకులు శ్రీనివాసులు, జగదీష్, వేణుగోపాల్, వినయ్, శివ, జిలానిబాషా, దివేష్, ఆది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులచే అన్నదానం

**మదనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :**
పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్‌లో ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ తెలుగుజాతికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాయలసీమ కన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి, టిడిపి యువనాయకులు దొమ్మలపాటి యశశ్వీరాజ్, రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి యాదగిరి దొరస్వామినాయుడు, ఆర్‌జె.వెంకటేష్, నాదేండ్ల అరుణ్‌తేజ్, క్రిష్ణా రెసిడెన్సియల్ శిశికుమార్, రూరల్ అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, పఠాన్ ఖాదర్‌ఖాన్, రెడ్డిశేఖర్, మోడెం శివకుమార్, మహబూబ్‌ఖాన్ తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుజాతికి ముద్దుబిడ్డ ఎన్‌టిఆర్

**ములకలచెరువు, జనవరి 18 ప్రభాతవార్త :**



ప్రపంచంలోని తెలుగుజాతి గర్తించదగ్గ ముద్దుబిడ్డ నందమూరి తారకరామారావు చిరస్మరణీయుడని మండల టిడిపి కన్వీనర్ పాలగిరి సిద్ద కొనియాడారు. శనివారం స్థానిక మూడురోడ్ల కూడలిలో ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వర్ధంతి వేడుకలు మండల కన్వీనర్ సిద్ద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకటస్వామి, చెన్నక్రిష్ణ, చాను, రమణమూర్తి, సుధాకర్‌నాయుడు, కేశవులు, రమణ, శివన్న, ఉమాశంకర్, రెడ్డప్ప, సుదర్శన్, చెన్నకేశవనాయుడు, గంగయ్య, సోము, బసిని చంద్ర శీనూ, నారాయణస్వామి, రమేష్‌నాయుడు, ననరఫి, జహీర్, గుత్తా సుధాకర్‌నాయుడు చెన్నకేశవులు, సద్దాం, బసప్ప, ప్రతాప్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడ వాడల నందమూరి తారకరామారావు వర్ధంతి

**రామసముద్రం, జనవరి 18 ప్రభాతవార్త :**



మండలంలోని మాలేనత్తం గ్రామ పంచాయితీ టిడనిపి యువనాయకులు రూపేష్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. అల్పాహారం ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు రామ్మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూపేష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, క్రిష్ణంరాజు, గుండ్లపల్లె శివారెడ్డి, తిప్పన్న కాంట్రాక్టర్ టిడిపి నాయకులు రెడ్డప్పరెడ్డి, టేకుపల్లె రమణ, ఆర్ వెంకటేష్, మునిరెడ్డి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## తెట్టులో స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛదివస్ ర్యాలీ



**కురబలకోట, జనవరి 18 ప్రభాతవార్త :**
తెట్టు గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని సర్పంచ్ తెట్టు మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సెక్రటరీ రామప్పనాయుడు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనూ, సంపూర్ణ ఆరోగ్యమని ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని కోరుతూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. హైస్కూల్‌లో చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కామకోటి ప్రసాద్‌రావు, శివనారాయణ, చందు, వాసు నాయుడు, గ్రీన్ అంబాసిడర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో ఎన్‌టిఆర్ చిరస్మరణీయులు

**కురబలకోట,, జనవరి 18 ప్రభాతవార్త :**



పేదల సంక్షేమం కోసం ఎన్.టి.రామారావు అమలు చేసిన పథకాలు ఇప్పటికి చిరస్థాయిగా కొనసాగుతున్నాయని టిడిపి తంబళ్ళపల్లె ఇన్‌చార్జ్ దాసరపల్లె జయచంద్రారెడ్డి అన్నారు. శనివారం అంగళ్ళు బస్టాండు లో ఎన్‌టిఆర్ వర్ధంతిని టిడిపి నాయకులు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంగల్లు బస్టాండులో అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తంబళ్లపల్లె కోఆర్డినేటర్ సీడ్ మల్లికార్జుననాయుడు, మండల కన్వీనర్ వైజి.సురేంద్ర, ఎల్లారెడ్డి, రాఘవరెడ్డి, వైజి.రమణ,మోహన్‌రెడ్డి, గడ్డం నరసింహులు, వెంకటరెడ్డి, తిమ్మరాయుడు, ముస్కిన్‌వలి, శివనారాయణ, తుమ్మచెట్లపల్లె సూరి, మొటుకుశివ, గుత్తికొండ త్యాగరాజు,శ్రీనాథ్‌రెడ్డి, డిఆర్.వెంకటరమణారెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



**చిట్వేలి, జనవరి 18,ప్రభాతవార్త:**
స్వచ్ఛతను రూపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం చిట్వేలిలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలను, కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎంపీడీవో మోహన్ తెలిపారు. స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. గ్రామ ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెత్తను ఇష్టానుసారం పడవేయకుండా; చెత్తబుట్టలలో వేసి పారిశుద్ధ కార్మికులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రత మన అందరి సహకారంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. తదుపరి పంచాయితీ ప్రాంగణం,ఎంఈఓ, ఐసిడిఎస్, వ్యవసాయ శాఖ, పశుశాఖ, రెవిన్యూ శాఖ కార్యాలయాల యందు ఆయా శాఖల అధికారులు సిబ్బందితో కలిసి స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన వీధుల్లో స్వచ్ఛత గూర్చి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. తదుపరి మానవహారం నిర్వహించి స్వచ్ఛత సాధన మన అందరి బాధ్యత అని కలసి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సుమని, ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మలా జ్యోతి, ఉపాధి ఏపీవో చంద్రకళ,టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల సుబ్బరాయుడు, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, వెలుగు ఏపీవో చంద్రకళ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వసుంధరమ్మ, విశాలాక్షి, సురేఖ రాణి, ఎంఈఓలు కోదండ నాయుడు,ఈశ్వరయ్య,సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు, ఎం ఏ ఓ సందీప్, పి ఆర్ ఏ ఈ జగదీష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గిరిధర్, సీనియర్ అసిస్టెంట్ సుబ్బరాయుడు మరియు అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు దేవుడు ఎన్టీఆర్"

**నిమ్మనపల్లి, జనవరి 18 ప్రభతవార్థ**
పేదలకు ఎన్టీఆర్ దేవుడు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న స్ఫూర్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది ఎన్టీ రామారావు గారిని మాజీ ఎంపీపీ చింతపర్తి రెడ్డప్ప రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్ జే వెంకటేష్ మాజీ పార్టీ అధ్యక్షులు రాజన్న మాజీ ఎంపీపీలు రామకృష్ణ పారిజాత భారీ సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

## మఠంలో అభివృద్ధి పనులు అభినందనయం

**బ్రహ్మంగారిమఠం జనవరి 18 ప్రభతవార్థ**



మఠంలో మూడు సంవత్సరాలుగా దేవదాయ శాఖ ఆధీనంలో చేసిన అభివృద్ధి పనులను పరిశీలించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గోకర్ణ శ్రీనివాస్ శుక్రవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తో కలిసి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో అభివృద్ధి పనుల పరిశీలించారు. గతంలో కన్నా ఇప్పుడు చాలా అభివృద్ధి పనులు జరిగాయని అలాగే దేవస్థానం గతంలో కన్నా ఇప్పుడు ఇంకా ఆదాయం పెంచారని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీని అభినందించారు. ఆయన వెంట దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఎనిమిదవ తరం మనవళ్ళు పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ వీరం బోట్లయ్య స్వామి శ్రీ దత్తాత్రేయ స్వామి, స్థానికులు ఉన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**బద్వేలు, జనవరి 18 , ప్రభాతవార్త:**



తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని బద్వేలులో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డిలు టిడిపి నేతలతో కలిసి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగువారి వైభవాన్ని దశ దిశలా చాటిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ విభాగ అధ్యక్షులు వెంగళరెడ్డి నేతలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**తొండూరు, జనవరి 18, ప్రభాతవార్త :**



తొండూరులోని పలు గ్రామపంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా మండలం లోని 15 గ్రామ పంచాయతీలలో పరిశుద్య కార్యక్రమాలు నిర్వహించారు. మురుగు కాలువలు చెత్తకుప్పలను తీసివేశారు. దీని ద్వారా ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో ప్రజల ఆరోగ్య ప్రమాణాలను కాపాడుట ప్రభుత్వం బాధ్యత అని పంచాయతీ సెక్రటరీ సాయి ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నిర్వహించి పరిశుభ్రతను పాటించారు. ఇంకా గ్రామాల్లో తాగునీరు, వీధిలైట్లు మరమ్మతులు ఇలా అన్ని కార్యక్రమాలను నిర్వహించారు.

## కారణజన్ములు నందమూరి తారకరామారావు.

**చిట్వేలి, జనవరి 18, ప్రభాత వార్త:**
టిడిపి పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు కారణజన్ములని కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కొనియాడారు. శనివారం టిడిపి మండల యువ నాయకులు కాకర్ల నాగార్జున ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు నూతన బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ముక్కారూపానంద రెడ్డి పాల్గొని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బొప్పాయి గుండయ్య, లారీ సుబ్బారాయుడు, బాలు రామాంజులు, దుగ్గిన సుబ్బారాయుడు, కట్టా లోకేష్, బుంగటావుల రాజశేఖర్, వెంకటేశ్వర రాజు, గుత్తి నరసింహ,మురళి రెడ్డి, ఆకేపాటి వెంకట రెడ్డి, నాగయ్య యాదవ్, రాయిన సుబ్బారాయుడు,కాటూరి నరసింహులు, అనంత యాయాదవ్, తదితరులు పాల్గున్నారు.

## మునెల్లి సుబ్బరాయుడుకు ఘన నివాళి

**అట్లూరు జనవరి 18 ప్రభాత వార్త :**
మండలంలోని కమలకూరు, నారాయణరాజుపేట గ్రామానికి చెందిన మున్నెల్లి సుబ్బరాయుడు సుమారు ( 65) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు మంచూరు. సూర్యనారాయణ రెడ్డి శనివారం ఉదయం బద్వేల్ సిద్దవటం రోడ్డు రిక్షా కాలనీలోని మృతుని నివాసం వద్దకు వచ్చి సుబ్బరాయుడు పార్టీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడే మృతుని కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడి మంచి వ్యక్తిని కోల్పోవడం నిజంగా బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి, మరో సీనియర్ నాయకులు ఉపత్తి రామకృష్ణారెడ్డి, ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య , ఉపత్తి సుబ్బారెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, గాండ్లపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

పరిసరాల పరిశుభ్రతను భావితరాలకు చాటి చెప్పాలి... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో పరిశుభ్రతను పాటించాలి... రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**మైదుకూరు, జనవరి 18: ప్రభాతవార్త**

జిల్లాలో చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైదుకూరు పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఇతర మంత్రులతో కలిసి కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జిల్లా, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆలయాలు, ఆసుపత్రులు, బస్టాండ్లు, బహిరంగ ప్రదేశాలు, చెరువులు, కాలువలు, కుంటలు తదితర ప్రదేశాలలో చెత్తాచెదారాలను తొలగించే విధంగా నేడు జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడమైనది. పరిశుభ్రత ప్రతి ఒక్కరికి అత్యంత ముఖ్యమని ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో పరిశుభ్రతను పాటించే విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. మన సంస్కృతిలో కూడా పరిశుభ్రతకు అత్యంత ప్రాముఖ్యత ఉందని ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన తరం, మన పిల్లలకు అలాగే భావితరాలకు కూడా పరిశుభ్రతకు అంతే ప్రాముఖ్యత ఇచ్చేలా మనందరిలో ఒక చైతన్యం రావాలన్నారు. మన గ్రామంలోని చెత్తను, మురికి కాలువలను, పరిసరాలను ప్రజల భాగస్వామ్యంతో అటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ సమిష్టిగా పరిశుభ్రతలో భాగస్తులు కావాలన్నారు. రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ ను చెత్తరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థాయి నుండి, జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు.

### ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

**రాయచోటి జనవరి 18 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా రాయచోటి బస్టాండ్ సమీపానగల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించిన జిల్లా మంత్రివర్యులు మరియు జిల్లా కలెక్టర్ అనంతరం మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. అని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రదేశాలలో స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా మున్సిపాలిటీ మరియు గ్రామపంచాయతీలలో శుభ్రత కార్యక్రమాలను అమలుచేసి.. పరిసర ప్రాంతాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రహదారుల పక్కన, కాలువలు చెరువులు, కుంటలు వద్ద శ్రమదానం చేసి చెత్తాచెదారాలను తొలగించి పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలని మంత్రి మరియు జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇకపై ప్రతినెల మూడవ శనివారం జిల్లాలో స్వచ్ఛత కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. రాబోయే కాలంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి అన్నమయ్య జిల్లాను చెత్త రహితంగా.. స్వచ్ఛ జిల్లాగా రూపొందించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు, పారిశుద్ధ కార్మికులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# మైదుకూరు మున్సిపాల్టీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**చాపాడు/మైదుకూరు, జనవరి 18, ప్రభాతవార్త:**

స్వఛ్ఛాంధ్రప్రదేశ్ సామాజిక సేవా కార్యక్రమంలో అయిదు కోట్ల ఆంధ్రులు భాగస్వాములు కావాలని, గాంధీజి కలలు కన్న పరిశుభ్రతమైన భారతదేశం కోసం మనమంతా పాటుపడదాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి ఒక్కరు అందుకు కృషి చేయాలని ఆంధ్రప్రదేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సంధర్భంగా మైదుకూరు పర్యటణలో భాగంగా పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. కేఎస్‌సీ కళ్యాణ మండపం నందు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర నినాదంతో గ్రీన్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఏర్పాటుచేసిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో హాజరై ప్రసంగించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్రగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలతో పాటు విద్యార్థులు కూడ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర ప్రజా చైతన్యంతోనే సాధ్య పడుతుందన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహణ కలిగి ఉండాలన్నారు. 2014 నుండి 2019వరకు స్వఛ్ఛాంధ్ర వలన అనేక మార్పులను, ఫలితాలను పొందినట్లు గుర్తు చేశారు.






మైదుకూరు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ప్రతి ఇంటికి నిరంతరం స్వచ్ఛమైన నీరు అందించేందుకు కుళాయిలతో పాటు సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు స్థలం ఇవ్వడంతో పాటు వంద శాతం ఇంటిని నిర్మించి ఇస్తామని హామి ఇచ్చారు. ప్రజలకు, ప్రభుత్వ సేవలు అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. గోదావరి నుండి బనకచర్ల ద్వారా కేసీ రైతాంగానికి నీటిని అందించడమే నా ఆశయం అన్నారు. రాయలసీమ రతనాల సీమగా మారుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవిత, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కమలాపురం పుత్తా కృష్ణచైతన్య రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసుల రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా సెక్రటరీగా తోట నాగేశ్వరరావు



**బద్వేలు అర్బన్, జనవరి 18, ప్రభాత వార్త**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి జిల్లా సెక్రటరీగా బద్వేల్ కు చెందిన తోట నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆయన పోరుమామిళ్ల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో పదవిని అప్పగించిన జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్సీ డిసి. గోవింద రెడ్డికి, ఎమ్మెల్యే సుధ, నియోజకవర్గం యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ,ఎంపీ అవినాష్ రెడ్డి లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి ఎప్పుడు రుణపడి ఉంటానని తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మున్సిపల్ పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగనమల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ సత్యనారాయణ, మున్సిపాలిటీ జేఏసీ కన్వీనర్ యద్ధారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజా ఆరోగ్యం సాధ్యం





**పీలేరు జనవరి 18 ప్రభాతవార్త :**

స్వచ్ఛ ఆంధ్రతోనే ప్రజారోగ్యం సాధ్యమని రాయచోటి ఆర్.డి.ఓ శ్రీనివాసులు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పీలేరు గ్రామపంచాయతీ, రాయచోటి ఆర్డిఓల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుండి క్రాస్ రోడ్డు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ మనము, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ప్రజా ఆరోగ్యంతోనే దేశ ఆర్థిక అభివృద్ధి ముడిపడి ఉందని అన్నారు. ఈ ర్యాలీ, మానవహారంలో తహశీల్దారు భీమేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి చంద్రశేఖర్, ఈఓఆర్ డి లతీఫ్ ఖాన్, కూటమి నాయకులు, పట్టణ ప్రజలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పీలేరు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు, ఆరోగ్య సిబ్బంది, మండల స్థాయి అధికారులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ, వారి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్తులు ర్యాలీలో పాల్గొన్నారు.

**ఏపీ ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో...** ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ శాఖ ఉద్యోగులు, సిబ్బంది స్వర్ణాంధ్రప్రదేశ్ స్వచ్ఛ్ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛతహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం డివిజనల్ కార్యాలయం నుంచి క్రాస్‌రోడ్డు వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్కో ఈఈ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో డిఇలు, ఏడీఈలు, ఏఈలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పరిశుభ్రత



**దువ్వూరు, జనవరి 18, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేసి, పిచ్చి మొక్కలు పీకి వేశారు. అనంతరం పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహణ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత, డాక్టర్ రోషిణి, ఆఫ్తాలమిక్ ఆఫీసర్ చంద్రమౌళి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ విజయకుమారి, హెల్త్ ఎక్సటేన్‌సన్ ఆఫీసర్ రాజగోపాల్, సూపర్‌వైజర్ సువర్ణ, వీరాంజినేయులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయులు ఎన్టీఆర్



**ప్రొద్దుటూరు, జనవరి 18, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రిగా పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కృషి చేసిన స్వర్గీయ నందమూరి తారకరామారావు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన చిరస్మరణీయులని మాజీ కౌన్సిలర్ గంజికుంట సినిస్టార్ ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాలలో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేశారని తెలిపారు. భారతదేశ చరిత్రలోనే సినీ రంగంలో మరియు రాజకీయ రంగంలో ప్రత్యేక గుర్తింపుతో తనదైన ముద్ర ఏర్పాటు చేసుకున్న గొప్ప వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ మరింత బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రజలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు కొండయ్య,హరీష్, రమేష్, మల్లికార్జున, చంద్ర, మునిరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు



**రాజంపేట అర్బన్, జనవరి 18 ప్రభాతవార్త**

భారతదేశ చరిత్రలో ప్రజలకు సంక్షేమ పథకాలు, పాలన అందించడంలో అధ్యుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్రాజు అన్నారు. తెలుగు సినిమా రంగాన్ని, దేశ రాజకీయ రంగాన్ని మలుపు తిప్పి నూతన చరిత్రకు నాంది పలికిన మహోన్నత వ్యక్తిత్వం ఎన్టీఆర్ సొంతమని, జీవితంలో ఆయన అధిరోహించిన ప్రతి మెట్టు తన స్వయంకృషితో సాధించినదేనని కొనియాడారు. శనివారం నాడు రాజంపేట పట్టణం ఎన్టీఆర్ సర్కిల్ లో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా బిజెపి జనసేన ముఖ్య నాయకులతో కలసి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడే పేదల కోసం ఏర్పాటు చేసిన అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దెపల్లి ప్రతాప్ రాజు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి, మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, కూచివారిపల్లె మాజీ సర్పంచ్ టెక్సమో మల్లికార్జున నాయుడు, కౌన్సిలర్లు పసుపులేటి సుధాకర్, రాజేష్ ఆచారి మహిళా పార్లమెంటు అధ్యక్షురాలు అనసూయ దేవి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు నాగేశ్వర నాయుడు, ఎంపీటీసీ కేశవ, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



**గోపవరం, జనవరి 18, ప్రభాతవార్త**

మండలంలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు పుష్య మాసం ఆరంభంతో మూడవ శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజ, అలంకారం నిర్వహించడం జరిగినది. తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ బుధవారం రోజున స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామికి ప్రత్యేక అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అభిషేకంలో పాల్గొనదల్చిన భక్తులు ఉదయం 5:30 గంటలు చేరుకోవాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు. స్వాతి నక్షత్రంలో స్వామివారి అభిషేకంలో పాల్గొనడం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, ఋణ బాధలు తొలగిపోతాయని మనశాంతి ఉంటుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. కావున ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల క్రీడా పోటీలను విజయవంతం చేయండి

**కడప కార్పొరేషన్ జనవరి 18 ప్రభాతవార్త:**



ఈనెల 28న ప్రతిభావంతుల జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దామోదర్ రెడ్డి తెలిపారు. కడప మున్సిపల్ మైదానంలో 28 న విభిన్న ప్రతిభావంతుల పోటీలను విజయవంతం చేసేందుకు జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు పాల్గొని విజయవంతం చేయాలని దామోదర్ రెడ్డి కోరారు. మీ పోటీలలో 8వ తరగతి నుండి పీజీ వరకు విద్యను అభ్యసించిన విభిన్న ప్రతిభావంతులు, విద్యావంతులు, యువతి యువకులు అర్హులని, క్రీడా పోటీలలో 100, 200, 400, 800, 1500 మీటర్ల రన్నింగ్ లలో పాటు వీల్ చైర్, జావిల్లింగ్ త్రో, షాట్ పుట్, ట్రై సైకిల్, పోటీలు నిర్వహించబడును. క్రీడాకారులు పాల్గొన్న దలిచినవారు 62818192, 9000672017, 9550878889, 9963194010 సంప్రదించాలన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు శిక్షణ



**వేంపల్లి, జనవరి 18 , ప్రభాతవార్త :**

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనకు ఆరోగ్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా తెలిపారు. శనివారం తాళ్లపల్లి పిహెచ్ సి వైద్యాధికారి ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి వచ్చే నెల ఫిబ్రవరి 2 వరకు కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే కార్యక్రమానికి పలు దిశానిర్దేశాలు చేశారు. స్పర్శ లేని మచ్చలు, పొడలు గుర్తించి ఉచిత చికిత్స అందజేయనున్నారు. ప్రజలు కూడా ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు ఫకృద్దీన్, వెంకటలక్ష్మి, అరుణాదేవి, అంకయ్య, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్యక్రమాలపై అవగాహన

**వేంపల్లి, జనవరి 18, ప్రభాతవార్త :**

దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపిని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపిడిఓ కుళాయమ్మ తెలిపారు. శనివారం వేంపల్లె పంచాయతీ పరిధిలోని ప్రజలు, పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. అలాగే పారిశుధ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి మల్లికార్జునరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, సచివాలయ కార్యదర్శులు కొండయ్య,, వరప్రసాద్‌రెడ్డి, వెంకటప్రసాద్ పాల్గొన్నారు.



### స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాల్లో

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**సంబేపల్లి జనవరి 18 తర్వాతవార్త**

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగ్యస్వామ్యం కావాలని పరిసరాల పరిశుభ్రతను భావితరాలకు చాటి చెప్పాలని ఈ కార్యక్రమం ద్వారా స్వర్ణాంధ్ర సాధిద్దామని సంబేపల్లి మండలం ఎంపీడీవో రామచంద్ర తాసిల్దార్ వెంకటేష్ ఎస్ఐ భక్తవత్సలం అన్నారు శనివారం శనివారం మండల పరిధిలో స్వచ్ఛంద స్వర్ణాంధ్ర సాధిద్దామని ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైదుకూరు పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం రాష్ట్ర రవాణా యోజన కేటా శాఖ మంత్రి మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఇతర మంత్రులతో కలిసి కార్యక్రమాన్ని జండా ప్రారంభించారని అన్నారు పరిశుభ్రత ప్రతి ఒక్కరికి అత్యంత ముఖ్యమని ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు రాబోయే రోజులలో రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ను చెత్తరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు తీర్చిదిద్దేందుకు గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు ప్రభాకర్ నాయుడు శివప్రసాద్ రెడ్డిమట్లివేణుగోపాల్ నాయుడు శివప్రసాద్ రెడ్డి నాగేశ్వరరావు ఎంపీటీసీ రామరాజు బిజెపి రేపన శివప్రసాద్ మల్లికార్జున్ రెడ్డి రామచంద్ర నాయుడు పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

